# పాడు పాశం

ఏ. రమాపతిరావు



రైలు, స్టేషన్‌లో సిద్ధంగా ఉంది దూరంనుంచి —ఎప్పుడు కదులుతుందో అన్న ఆందోళన కలగ జేస్తున్నది.

స్టేషను సమీపిస్తున్నకొద్దీ రమణ మనస్సులో ఆశా, ఆందోళన, తొందరపాటుతనం, పెనవైచుకుని పోతున్నాయి. చిన్న సంచీ చేత పట్టుకుని, త్వర త్వరగా నడుస్తున్నాడు రోడ్డుమీది లెవెల్ క్రాసింగ్ దాటి, స్టేషను ఆవరణలోని వేప చెట్లను సమీపించేప్పటికి, గంట కొట్టటం వినిపించింది. రమణ మనస్సులో ఎంతో దుఃఖం కలిగింది రైలు కదిలిపోతున్నట్లే బాధపడ్డాడు, దేవుళ్లందరికీ మొక్కుకున్నాడు బుకింగ్ కౌంటర్ వద్ద మనుష్యులు క్యూలో నిలుచుని టిక్కెట్లు తీసుకుంటున్నారు నలుగు రైదుగురున్నారు వాళ్ల వెనక నిలుచోటానికి దుఃఖం కలిగింది రమణకు ఒక్కొక్కరు కదిలిపోవటానికి గంట ఆలస్యం జరుగుతున్నట్లున్నది ప్రాణానికి ఎవరో బుకింగ్ క్లర్కును ప్రాధేయపడుతున్నారు 'రైలు కదిలిపోతుందేమో త్వరగా టిక్కెట్టివ్వమని అవతల ఆ క్లర్కు విసుక్కుంటున్నాడు చిల్లర లేదని సతాయిస్తున్నాడు. రమణకు ఏడుపు వచ్చినంత పనైంది మనుషులందరియెడలా అసహనము, అసహ్యము ముంచుకొని వచ్చాయి ఇంతకీ ఇంకో గంట కూడా వినపడింది. బుకింగ్ క్లర్కు కనపడుతున్న విండోలోంచి, గార్డు కాబోలు, టోపీ పెట్టుకుని, జెండాలు పట్టుకుని వెళుతున్నాడు. రమణ తాను రైలందక ఇంటికి తిరిగి వెళుతున్నట్లే బాధపడ్డాడు ఇంట్లో రైలందలేదని చెప్పినప్పుడు తల్లి ముఖం చిన్నపుచ్చుకున్నట్లు వూహించుకుంటున్నాడు చెమటలు పట్టిపోతున్నాయి తన అదృష్టం ఎప్పుడూ ఎందుకిలాగు ఉంటుంది ! తానెప్పుడు ప్రయాణం చేస్తున్నా, ఈ చికాకు తప్పటంలేదు ఎప్పుడూ, జాగ్రత్త పడదామనుకుంటున్నాడు ఒక్కోసారి మూడు గంటలు లేటవుతుంది తాను వచ్చినప్పుడు. ఒక్కోసారి ముందే వెళ్లిపోతుంది ఇంకోసారి సైన బెర్తుని పట్టుకుని వేళ్లాడవలసి వస్తుంది తన ఖర్మ ఏమో ఇది

తనముందు ముగ్గురూ కదిలిపోయారు రమణ ఆత్రంగా టికెట్ తీసుకున్నాడు. టికెట్‌కలెక్టరు తనకు రైలు అందకుండా చేయాలని, వంచన చేస్తున్నట్లుగా అనిపించింది కాసేపటిలో..! ఎవరికీ తనమీద లక్ష్యంలేదు తనని హీనపరచి,, బాధ పెట్టటానికి చూసేవాళ్లే అందరూ. వాళ్లందరికీ పొగరు, అహంభావం, అతిశయం ఏం ! వీళ్లంత తాను చదువుకోలేదా ? తనకు మాత్రం ఉద్యోగం లేదా ? అయితే మరి వీళ్లందరూ దర్పంగా, చొక్కా కాలర్లు పైకి తీసుకొని ఎవరన్నా లక్ష్యం లేనట్లు బ్రతుకుతుంటారు. తనకెందు కింత భయం తానెందు కింత వొదిగి వొదిగి ఉంటాడు ?

టికెట్ తీసుకుని పరిగెత్తుతూ ఎదురుగా ఉన్న పెట్టెలోకి ఎక్కాడు ఎవరో రైతు తనని ఆపి ఏమిటయ్యా ఆ ఆత్రం, అని నవ్వు మొహంతో చేతికి చుట్టతీసుకొని, పక్కనున్న తలుపుకి కొట్టి కొడి రాల్చుతూ అడుగుతున్నాడు వీడు తనకు మర్యాదా, సరియైన ప్రవర్తనా నేర్పబోతున్నాడు! రైలుపెట్టెలో ఉమ్మివేయకూడదని కూడా తెలీనివాడు. దొంగలంతా పెద్దమనుషులైనారు. మూర్ఖులంతా జయించుకొని పోతున్నారు రమణ తల కుంగిపోయింది "ఏమిటయ్యోయ్ ! 'ఇసింట మనుషులు కూడా కనపడటంలేదే నీ తొందరే నీది గాని" రమణ అనునయంగా "చూడలేదు రైలు కదిలిపోతుందేమోనని తొందరపడ్డాను" అని చెప్పాడు తుపుక్కున ప్లాట్‌ఫారంమీదికి ఉమ్మివేసి "ఇదెక్కడ కదిలి చస్తది ఇంకా గంటకు కదిలినా నయమే !!" అన్నాడతడు తనను చూసి అందరూ పకపక నవ్వుతున్నట్లనిపించింది హృదయంలో దైన్యమంతా సుడులు సుడులుగా తిరిగి తనను నిలవనీయటంలేదు తనను చూసి అతడేమనుకుంటున్నాడో ! రమణకా పెట్టెదిగి ఇంకో పెట్టెలోకి వెళ్లి కూచుందామనిపించింది, మనస్సు బలంగా దిగిపొమ్మంటున్నది కాళ్లూ, చేతులూ మొండికేస్తున్నాయి కొంచెంసేపటి తరువాత దిగుదామని శరీరం ముందుకు కదలగా, మనస్సు నీరు కారిపోయింది ఇప్పుడు దిగిపోతే, ఎదుట సీటుమీద ఉన్న పెరుగు తట్టల ఆడమనిషి, ఈ వేపున కూచున్న బట్టల కొట్టు వ్యాపారస్థుడూ

తుంది. కళ్ళు పెద్దవై పోతవి. అవి కూడా నవ్వు తవి. శరీరంలో తొట్రుపాటు వస్తుంది. కుర్చీ లోంచి త్వరత్వరగా లేచేప్పుడు చూడాలి, వల్లి అందం. ఆ అడుగుల తడబాటు, కూజాలోంచి చల్లని మంచినీళ్ళు తెచ్చి, దగ్గరగా వచ్చి చేతి కందిస్తూ ఉంటే సిగ్గో, సంతోషమో, పార వశ్యమో మాట పెగిలి రాదు 'అత్తయ్య ఎందుకు రాలేదు' అని అడుగుతుంది. 'నేను వచ్చానుగా' అంటాడు తాను, ఏమనాలో తోచక 'దేవుడి దయవల్ల నాకు కళ్ళజోడు పెట్టుకోక పోయినా మనుషులు కనిపిస్తారు' అంటుంది వల్లి. తన కళ్ళజోడు తీసి, హేండ్ కర్చీఫ్‌తో తుడుచు కుంటూ, వల్లి సమయస్ఫూర్తికి, పరిహాసానికి పొంగిపోతాడు. తన కళ్ళజోడును గూర్చి వేళా కోళం, అల్లరిపిల్ల, ఎంత బాగా మాట్లాడు తుందో. ఈ వల్లి తనది కాకపోతే ! ఆలోచన వస్తే, మార్కండేయులవారిని యముడు పాశం వేసి లాక్కుని పోతున్నట్లు, తానే మార్కండేయు డైనట్లు వణుకు పుడుతుంది కళ్ళు తడి అయి పోతవి. తన నెవరో ఎక్కడికో బలవంతంగా లాక్కొని పోతున్నట్లు బాధ రమణకు ఇల్లంతా వల్లే కనవడుతున్నది కుక్కి మలకమంచం హంస తూలికాతల్పంగానూ, పెంకుటిల్లు దివ్య హర్మ్యం గానూ కనపడుతున్నాయి ఈసరికి రైలు వచ్చి ఉంటుంది. పన్నెండూ ఇరవైకి తిరిగి పోతుంది

పీట వేసి, కంచం పెట్టి అమ్మ పిలిస్తే పోయి కూచున్నాడు రమణ తన తొందరపాటు తనం తనకే నవ్వు తెప్పిస్తున్నది ఆకలి కావటం లేదు. రోజూ పది గంటలకల్లా అన్నం తిని ఆఫీ సుకుపోయే తనకు ఇవాళ పదకొండున్నర అయినా ఆకలే కావటంలేదు అమ్మకు మనస్సులో తనతో ఎన్నో విషయాలు మాట్లాడాలని ఉన్నదని, తనకు

# సాధుపాఠం

తెలుస్తూనే ఉంది ఆమె కళ్లలో తాను చందమామ లాగా కనపడటం కనిపిస్తూనే ఉంది తన నెంత కళ్లలో నింపుకొని చూస్తున్నదో ! రమణ, ఆ చూపుకు, కరిగిపోయాడు. తాను చిన్న పసి పాప అయిపోతున్నట్లుగా భావించుకుంటున్నాడు అమ్మ ఏమీ మాట్లాడదు తాను ఒక్కో ముద్ద ఎంతో ప్రయత్నంమీద మ్రింగుతున్నాడు. తల్లి కూర వడ్డించబోయింది. చేయి అడ్డంపెట్టి వద్దన్నాడు

'దానికీ కూర ఇష్టం' అంది అమ్మ.

అమ్మవేపు చూడలేకపోయాడు నవ్వూ వచ్చింది.

"ఓ పొట్లం కట్టి ఇవ్వరాదూ"

తల్లి దేవాలయంలో గంటలు మోగినట్లు పగలబడి నవ్వింది తాను కూడా నవ్వొచ్చేట్లు మాట్లాడగలడు కాబోలు, రమణకు గర్వం కలి గింది తనకూ నవ్వొచ్చింది ముసిముసి నవ్వులతో తల వంచుకున్నాడు అమ్మకు దేవత లందరూ తన ఎదుట నిలిచి తనను అనుగ్రహించినట్లు అనిపిం చింది

పులుసు పోస్తూ 'ఓవేళ అత్తయ్య ముఖం చిన్నపుచ్చుకున్నా దాంతో నీవేమైనా అనేవు సుమా నీతోపాటు నాకూ రావాలని ఉందిరా మావయ్యతో చెప్పు ఈ నెలలో అమ్మ వస్తుం దనీ, శ్రావణం, దగ్గర పడుతున్నదని, నీతో చెప్ప మన్నదని చెప్పు నీకేమో నోట్లో నాలుకలేదు అందుకే వల్లి, నీకు పెళ్లామైతే, నాకు నీ గురించి ఏ దిగులూ ఉండదు కొంచెం ఛాయ తక్కువ గాని, లక్ష్మీదేవి కూడా అలా ఉండదు

రమణ నవ్వాడు.

"లక్ష్మీదేవి ఇంతకన్నా ఛాయ తక్కువా ?"

తల్లి, ప్రేమగా నవ్వింది.

"వల్లి, నీకన్నా ఎరుపే."

"పోనీనే, నేనెలా ఉంటేనేం . "

"అవునురా. మగవాడు ఎట్లా ఉన్నా దొరే. కోడలు నలుపైతే కులమంతా నలుపే "

రమణ చేయి కడిగేసుకున్నాడు

"కంచంలో ఇంకెన్నాళ్లు చెయి కడుగుతావురో" అంటున్నది అమ్మ.

ఆ మాటలు ఎంతో మధురంగా ఉన్నాయి రమణకు.

అమ్మ, వల్లి, కొంచెం ఛాయ తక్కువంటుంది కాని, తనకు మొగలిపొత్తులానూ, గులాబి మొగ్గ గానూ, సంపెంగపువ్వులాగా, రాజహంసలాగానూ కన్పిస్తుంది. అసలు వల్లిని గురించిన ఆలోచనే తనకింత మధురంగానూ, ఆశగానూ, తృప్తి గాను, హాయిగాను ఉంటుందేమిటి !

తను సంచీ తీసుకుని బయలుదేరుతుంటే అమ్మ చెప్పింది.

"దాని మనసు మెత్తన మామయ్య తొందర వాడు. అత్తయ్యకు తగని గర్వం ఎవరి మనసూ నొప్పించవద్దు. రెండురోజులుండి, మనవాళ్ళందరినీ చూసి, మామయ్యచేత ఔననిపించుకొనిరానాయనా" అన్నది.

రమణ తల వూపి వీధిలోకి వచ్చాడు.

కొంత దూరం నడిచిన తరువాత, అప్రయత్నంగా ఎవరింట్లోనో గోడ గడియారం పన్నెండు అయిందని చెపుతూ కన్పించింది. రిక్షాకోసం చూసినా వెంటనే కనిపించలేదు త్వర త్వరగా పరిగెత్తుతున్నట్లుగా నడక సాగించాడు. రైలుస్టేషన్‌ను చేరుకున్నాడు రైలు ఏ నిముషాన కదులుతుందోనని అంతులేని ఆందోళన. ప్రక్క లైనుమీద గూడ్సుబండి కూతపెట్టినా, నీళ్ళు నింపుకుంటున్న ఇంకో ఇంజను గుప్పు గుప్పున పొగ వదలి కదలినా, రమణ మనస్సంతా ఆరాటప డి పోతున్నది ఎట్లా అయితేనేం, తన ఎట్టి ఎదుటగా కన్పించిన పెట్టెలోకి ఒక్కసారిగా ఎగిరి దూకినట్లుగా పోయి, జొరబడ్డాడు. అతని తొందరపాటుకు, విభ్రమానికి, ఆయాసానికీ, అక్కడున్నవాళ్ళకు నవ్వూ వచ్చింది బండీ ఆ స్టేషన్ నుండే బయలుదేరుతుంది కనుక కొంచెం నిదానించి, చోటు ఉన్నదీ లేనిదీ చూచు కొనే పెట్టెలోకి ఎక్కవచ్చును కాని దానికి వ్యతి రేకంగా ఇతడు మనుష్యులను నెట్టుకుంటూ, ఆ పెట్టెలోకి ఎక్కిసందుకే, వాళకు చోద్యం గానూ, పరిహాసంగానూ ఉంది పైగా అతడను కున్నట్లుగా రైలు వెంటనే బయలుదేరనూ లేదు. అట్లా బయలుదేరి ఉంటే తన తొందరకు కొంత అర్థముండేది పోనీ దిగిపోదామనీ అనిపించ లేదు ఒకపక్క వొదిగి నిలుచున్నాడు ఆ పంచా యితీబోర్డు మెంబరు తన క్లాస్‌మేటే. అతడు ఫోర్తుఫారం మూడవ సంవత్సరం చదువు తుండగా ఆయేడు తాను ఫోర్తుఫారంలోకి వచ్చాడు తమ వూరికి దగ్గర ఉన్న చిన్న పల్లె టూరి నుంచి వచ్చేవాడు అతడు పెద్ద ఆస్తి పరుడని మేష్టర్లందరూ ఏమీ అనేవాళ్ళు కారు. తాను ఫోర్తుఫారం ప్యాసై, ఫిఫ్తుఫారంలోకి



# స్వప్నంలో ...

విరబూసిన విరజాజులు
వెదజల్లెను సౌరభాలు
ఎదనింపెను మధురమైన
అనుభూతులు అలవోకగ.

నిదురించిన యెదమేల్కొని
పరుగులెత్తె పావురమై
విహరించెను వినువీథుల
అలనల్లన మెలమెల్లగ

అంబరాన చందమామ
తారను గని పరవశించి
జంటలేని నన్ను చూసి
వొంటరివని పరిహసించె.

వికసించే చెలివయసు
మదినించెను కోర్కెలేవో
మురిపించే కాంతసొగసు
కవ్వించును నన్నెంతో—

బాసలెన్నొ చేసిన చెలి
తరుణమైన రాదేలనో
జిలిబిలి నా చెలి సుధకై
నిరీక్షిస్తి నిశీథిలో—

వలపుల పువ్వుల రాణిని
కలవరిస్తు నిదురింపగ
కరుణించిన నా ప్రేయసి
కనిపించెను స్వప్నంలో.

ఆరతి

# సాధుపాఠం

ఒకటి రెండు సార్లు వెళ్లినా కొడుకు పెళ్లి విషయము ప్రస్తావించినప్పుడు, తమ్ముడు ముభావం చూపటం, ఆడపడుచు విరసంగా మాట్లాడటము, తల్లి వాళ్ల ప్రవర్తనను తలచుకొని, తనతో చెప్పలేక ముఖం చిన్నపుచ్చుకుని, మనసులోనే దిగమింగుకోవటమూ, రమణ మనస్సులో ఒకదాని వెనుక ఒకటి అన్ని సంఘటనలూ తిరిగాయి.

రైలు ఇప్పటికి కదిలింది రమణ మనస్సుకు కొంత శాంతి కలిగింది. తలుపు దగ్గర ఉన్న రైతు వెళ్లి బెర్తుమీద ఉన్న మనుషులను సర్ది, దబాయించి, చోటుచేసుకుని కూచున్నాడు రమణ తాను వెళ్లి కూచోలేకపోయాను కదా అనుకున్నాడు. తనను కూచోమని కూడా ఎవరూ అడగలేదు రెండోవైపు బెర్తులో తనలాంటి అతనే ఒకతను కూచున్నాడు ఇంగ్లీషు దినపత్రికను దేనినో చూస్తూ మొదటి స్టేషను రాగానే పెరుగు తట్ట మనిషి, రైతూ దిగిపోయారు రమణ వెళ్లి, అతని పక్కన కూచున్నాడు అతడు తన చేతిలోని పేపరును ముడిచి, పేపరు చూస్తారా అని యిచ్చాడు రమణ పేపరు తీసుకొని మర్యాదకు హెడ్డింగ్స్ అన్నీ వోసారి చూశాడు ఏం చదువుతున్నా మనస్సు లగ్నం కావటంలేదు. ఏదో చదివేస్తున్నాడు మనస్సంతా వల్లి నిండిపోయింది ఎప్పు డెప్పుడు వెళ్లి వల్లిని చూస్తానా అని మనస్సు ఉరకలు వేస్తున్నది కళ్లలో, వల్లి గుండ్రని ముఖమూ, చిరునవ్వు చిందులాడే పెదవులూ, చక్రాల్లాంటి కళ్ళూ, మాత్రమే కనపడుతున్నాయి అన్ని ఆలోచనల మధ్యా వల్లిదే ప్రధాన స్థానం

మామయ్య ఇదివరలో చాలా అభిమానంగా వుండేవాడు అటువంటిది ఎందుకో ఇప్పుడు ఔదాసీన్యం చూపుతున్నాడు రెండేళ్ళక్రిందట మామయ్యకు పెళ్ళాంతరఫున కొంత ఆస్తివచ్చి పడింది దాంతో మామయ్య ప్రవృత్తి కాస్త మారిపోయింది అత్తయ్యకు మేనత్త యెవరో సంతానం లేకుండా చనిపోతే ఆవిడ తాలూకు లక్ష రూపాయల ఆస్తి రావటంతో, వాళ్ళ అభిరుచులు, ఆలోచనలు, ఆదర్శాలు, ఆభిజాత్యంకూడా పూర్తిగా మారిపోయినయ్ ఇప్పుడు ఆకాశంమీదనే వాళ్ళ చూపు భూమిమీద యేమాత్రమూ నిలవటం లేదు బంధువులయెడ, తమయెడ తృణీకారం మెండైంది

వల్లిని తనకివ్వటం, అత్తయ్యకు బొత్తిగా ఇష్టంలేదు. లనకు కాబోయే అల్లుడు లక్షాధికారి కావాలని, లేకపోతే కనీసం ఏ కలెక్టరో, ఇంజనీరో కావాలని, లేదా యాభైఅరవై యెకరాల మాగాణి వుండాలని, ఇంకా లేదా రోజూ ఓవంద లాభం తెచ్చే యేదేనా వ్యాపారం చేస్తూవుండాలని, అభిలాష పడుతున్నట్లు, వీరూవారూ చూచాయగా గ్రహించకపోవటంలేదు అట్లా గ్రహించినవారు ఊరుకుంటే సరిపోను యధాశక్తి ప్రచారంకూడా చేస్తున్నారు కర్ణాకర్ణిగావచ్చి, యీతల్లీకొడుకులను ఖేదపరచటంలో విచిత్రంకూడా యేమీలేదు అలాయెవరైనావచ్చి, మామయ్య యేమన్నదీ, అత్తయ్యఉద్దేశాలెటువంటివైనవీ, ప్రసంగించేవాళ్ళు. అంతటితోపోకుండా, ఇవతలి వెపువాళ్ళ అభిప్రాయాలు, వ్యాఖ్యానాలు, చింతలూ, చీకులూ కూడా వినాలని ఆశించేవాళ్ళు ఒకసారియెప్పుడో ఉండబట్టలేక అమ్మ అన్నది

“ఏం మేమెంత హీనస్థితిలోవున్నా, వాడికికూడా అలుసైపోయామా! మేమేం, తిరిపెమెత్తుకుని బ్రతకటంలేదు మాఅబ్బాయి చదువుసంధ్య లెరుగని మూర్ఖుడూగాడు ఏదో ఉద్యోగం, సద్యోగం, వుంది మాబ్రతుకు మేము బ్రతుకుతున్నాము. తండ్రిలేడనేకదా వాడికి అలుసు తండ్రివుంటే వాడిట్లా అనివుంటే వాడేనా! మేనరికమైనా చూడవద్దా మేనరికమంటే యేమనుకుంటున్నాడోవాడు నలుగురూ లోకులు ఏమనుకుంటారోనన్న ఇంగితమైన వుండవద్దా. ఎట్లా తన కూతురును మేనల్లుడికివ్వడో నేనూ చూస్తాను. మాబాబాయిని, మా మామయ్యను, అత్తయ్యను, అందర్నీ తీసుకవెళ్ళి వాడికి బుద్ధి చెప్పిస్తాను ”

ఈచిన్న తాటాకు టపాకాయను పదిలంగా తీసుకవెళ్ళి, శ్రేయోభిలాషులు మామయ్య వెరసి అత్తయ్యా యీనాటి యీక్వలట్లా అత్తయ్య (ప్రస్తుతం కొన్నాళ్ళనుంచి) ముందు కాల్చారు. దాంతో ఆఇంట్లో గొప్పసంచలనమే బయలుదేరిందని మళ్ళీ అభిజ్ఞులు కొందరు వచ్చి ఇక్కడ చెప్పారు దాంతో అమ్మ భయపడిపోయి, తన బృందంతో పోయి చేద్దామనుకున్న సుహృద్భావ పర్యటననుండి విరమించుకుంది ఇంచుమించు యెవరికివారు, వాళ్ళవాళ్ళ హద్దుల్లో, అత్యంతక పరిస్థితిని ప్రకటించుకున్నారు.

కొన్నాళ్ళపాటు సమావేశాలను బహిష్కరించారు ఈ ఆలోచనలన్నీ రమణ మనస్సును కమ్ముకుంటున్నాయి లోకంలో ఏ సంఘటన ఎప్పుడెప్పుడు, ఏ యే పరిణామాలకు దారి తీస్తుందో ఎవరూ చెప్పలేరు నిజానికి వేదాంతం చెప్పుతున్నది కూడా అంతేనుగదా అత్తయ్య మేనత్త ఇంకా పదేళ్లు కనీసం ఐదేళ్ళు బతికిఉన్నా ఈ విషమ సమస్య తాను ఎదుర్కొనవలసి వచ్చేది కాదు వల్లి అనే రామచిలుక ముక్కున తాను దొండపండుగానే చెలామణీ అయ్యేవాడు ఇప్పుడు తద్విరుద్ధంగాఉంది అత్తయ్య ఆలోచనను రమణ మనసులో కూడా మననం చేసుకోలేకపోయాడు ఎంత ప్రయత్నించినా, అస్పష్టంగానైనా, అత్తయ్య అంత రాంతరాలలోని ‘కాకి ముక్కుకు’ సామ్యం తన వూహకు అందకుండా ఉండక పోలేదు బలవంతాన అత్తయ్యకు తనను గూర్చి ఎట్టి అభిప్రాయాలున్నవో ఆలోచించటంనుండి తన మనస్సును మళ్లించుకున్నాడు రమణ

ఏది ఏమైనా వల్లి కూడా తనతో చనువుగా మాట్లాడటంలేదు ఈమధ్య తాను వల్లిని చూసి రెండు సంవత్సరాలకుపైగానే అయింది లేక అత్తయ్య ఆలోచనల తాకిడికి, అత్తయ్య వ్యక్తిత్వ ప్రభావానికి వల్లి కూడా లోబడిపోయిందేమో “మా అమ్మాయికి ఇప్పుడే పెళ్లి చెయ్యం కాలేజీలోచేరి చదువుకుంటుంది బి ఏ ప్యాసు కాందే పెళ్లేమిటి ఎన్నేళ్లు ముంచుకుపోయాయి గనుక' అని అత్తయ్య అంటే దానికి మాత్రం వల్లి తీవ్రంగా తన అభ్యంతరాన్ని వెల్లడించిందట

"నాకు బి ఏ మీద ఇష్టంలేదు నేను ఉద్యోగం చెయ్యలేను. కావలిస్తే కొన్నాళ్ళపాటు సంగీతం నేర్చుకుంటాను అదీ వస్తే గిస్తే" అన్నదట వల్లి దానికి చాలా సంతోషించాడు రమణ వల్లి కూడా బి ఏ ప్యాసై కూచుంటే బావను చేసుకోనంటే ఇక ఆలోచించలేకపోయాడు మావయ్య ఇటీవల రాజకీయివేత్తలలాగా ఇంకో కొత్త ఎత్తు ఎత్తాడు "మేనరికం వదులుకోవాలని ఎవరు మాత్రం అంటున్నారు మేనరికం ఇవ్వాలంటే వల్లినే ఇవ్వాలని మాత్రం ఎక్కడుంది మా చంటి పిల్లను చిన్న మేనల్లుడి కివ్వగూడదా ఏమిటి?"

ఈ మాటన్నప్పుడు అమ్మ కళ్ల నీళ్లు పెట్టుకుని "తల్లి చెవులు తెంపిన వాడికి పినతల్లి చెవులు బీర పువ్వులట రమణ కివ్వనివాడు, చిన్నవాడి కిస్తాడా? అయినా అప్పటికి నా ప్రాణ మొకటి చల్లగా ఉండవద్దా వాడు మేనరికం తప్పించాలన్న వూహతోనే ఇట్లా మాట్లాడుతున్నాడు" అన్నది

రమణ కాదృశ్యాలన్నీ గుర్తు వచ్చినాయి

తన చేతికిఉన్న పేపరును మడిచి, ఎదుటి బెర్తుమీద కూచున్న అతడికి ఇచ్చేశాడు అతడు తన కూలింగ్ గ్లాసెస్‌ను వోసారి తీసి, జేబురుమాలుతో తుడిచి మళ్లీ పెట్టుకుని పేంటు జేబులో నుండి ఖరీదైన సిగరెట్ పెట్టెను తీసి, సిగరెట్ వెలిగించుకొని ఒక సిగరెట్ రమణను కూడా తీసికొమ్మని, రమణవేపు చేయి జాపాడు రమణ తన కలవాటు లేదని మర్యాదగా చెప్పి, అతడివేపు విచిత్రంగా చూస్తుంటే మనస్సులో నొచ్చుకున్నాడు ఆ ఖరీదైన బట్టలు, ఖరీదైన కూలింగ్ గ్లాసెస్, సిగరెట్లూ, అతడు థర్డ్ క్లాస్ కంపార్ట్‌మెంటులో ప్రయాణం చెయ్యటం విచిత్రం అనుకున్నాడు రమణ

ఎదుటి వ్యక్తి అడిగాడు "మీ రెక్కడికి వెళ్తున్నారండీ?" అతడి గొంతూ, ఆ మాట్లాడుతున్న తీరూ చాలా, మర్యాదనూ సంస్కారాన్నీ వ్యక్తం చేస్తున్నాయి అటువంటి మనుషులంటే రమణకు ఇష్టం.

రమణ సమాధానం చెప్పాడు

"మీది గుంటూరేనా అసలు" మళ్లీ అతడడిగాడు

రమణ క్లుప్తంగా తనను గురించి పరిచయం చేసుకున్నాడు

"ఆఫీసు పనిమీద వెళుతున్నారా?" అని అడిగాడు మళ్లీ అతగాడు

రమణ కాదని చెప్పాడు

ఇంతలో ఫిరంగిపురం స్టేషన్ వచ్చింది ఆ వేపునుంచి వచ్చే రైలు క్రాసింగ్‌కోసం ఆగి ఉంది స్టేషనులో

ఎవరోపాపం, ఇరవైఏళ్ళ అమ్మాయి పాపను ఎత్తుకుని త్వర త్వరగా కంపార్టుమెంటులోకి ఎక్కింది తమ్ముడు కాబోలు సూట్‌కేసు చేత పట్టుకుని "ఆడవాళ్ళ పెట్టె ఖాళీగానే ఉందక్కయ్యా, అందులో ఎక్కుదువుగాని రారాదూ" అంటున్నాడు

"ఈ ఎండలో నేను తిరగలేనురా నాయనా, ఇక్కడే కూచుంటానులేస్తూ అరగంటలో వెళ్ళిపోవచ్చును." అన్నది ఆ అమ్మాయి.

రమణలేచి ఆవిడకు తన సీటు ఇచ్చాడు. ఆవిడ కళ్ళతో కృతజ్ఞత ఉట్టిపడే చూపులతో కూచుంది ఎదుటి సీటులోఉన్న అతడు సర్దుకుని రమణను తన పక్కన కూచోమని కోరాడు రమణ సర్దుకుని కూచున్నాడు. ఆ స్టేషనులో బండి ఎక్కిన అమ్మాయి తమ్ముడు, అక్కయ్యకూతురుని పదే పదే ముద్దు పెట్టుకుని పలకరించి వెళ్ళిపోయాడు "ఎండలో తిరక్కుండా ఇంటికి వెళ్ళరా" అంటున్నది వాళ్ళక్కయ్య రమణకు తన అక్కయ్య గుర్తు వచ్చింది. ఆమె కూడా ఎప్పుడూ తనని గూర్చి అమితమైన శ్రద్ధ వహించేది.

రైలు కదిలింది ఎదుటి సీట్లోఉన్న పాప, వాళ్ళమ్మ వళ్లో కూచుని తన ఎదుట రమణ ప్రక్కనే కూచున్న వ్యక్తి, కూలింగ్ గ్లాసెస్ వేపు వింతగా చూస్తున్నది అతడు తన కళ్ళజోడు తీసేసి, పాపను పలకరించి నవ్వించాడు వాళ్ళమ్మ గర్వంగా పెదవులు బిగబట్టి, తన చూపు ఎటో మళ్ళించుకుంది

"గుంటూర్లో ఎక్కడ దిగుతారు మీరు" అని అడిగా డతడు రమణను.

"అరండల్‌పేట ఆరవ లైనులో ఉంటా నీ మూడు రోజులూ" అని చెప్పాడు రమణ

"ఓహో, అలాగా, నేను బ్రాడీపేట నాలుగో లైనుకు వెళ్ళాలిలెండి అయినా రేపు నేను మీ అరండల్‌పేట ఆరవ లైనుకు రావాలి" అన్నా డతడు నవ్వుతూ.

రమణకు ఉత్సుకత కలిగింది.

"ఎందుకు? ఎన్నాళ్ళుంటారు గుంటూరులో" అని అడిగాడు రమణ.

"ఎన్నాళ్లో ఎలా ఉండగలనండీ కర్నూల్లో పెద్ద మెడికల్ షాపుంది మాకు నంద్యాల్లో ప్రెస్సుంది. మార్కాపురంలో స్లేట్ ఫ్యాక్టరీ ఉంది ఒక్క క్షణం నేను లేకపోతే బిజినెస్ అంతా దెబ్బ తింటుంది

"ఈ రోజుల్లో ఎవరినీ నమ్మరాదండీ. ఎంతో జాగ్రత్తగా ప్రవర్తించాలి నరసరావుపేటలో మా అక్కయ్యఉంది. ఆవిడను చూసి చాలా రోజులైతే ఒకపూట చూసిపోదామని వచ్చాను గుంటూర్లో ఇంకో అక్కయ్యఉంది గుంటూర్లో బావగారికీ కూడా మెడికల్ షాపే నే నొక్కణ్ణే మా తల్లిదండ్రులకు మగపిల్లవాణ్ణి. మా అమ్మా నాన్నా కర్నూల్లో ఉంటారు నాకు చిన్నప్పటినుంచీ సరిగా చదువబ్బ లేదండీ మెట్రిక్ ప్యాసై చదువు మానేశాను ఏదో బిజినెస్‌లోనే కలిసొస్తున్నది. ఇక్కడికి వచ్చానా, మా అక్కయ్య ఒక పేటకం పెట్టింది మీకు తెలుసుగా ఈ రోజుల్లో పాతికేళ్ళ మగవాళ్ళు కనిపిస్తే సరి పెళ్ళి, పెళ్ళి అని వెంటబడతారు మా ఇద్ద రక్కయ్యలూ కూడ బలుక్కుని నాకో పెళ్ళి సంబంధం చూశారు చూడటమేమిటి? ఇంచుమించుగా స్థిరపరచారు నిశ్చయం చేశారు. నే నా పిల్లను చేసుకోకపోతే తరువాత నేనే పిల్లను చేసుకున్నా చేసుకోకపోయినా వారికేమీ సంబంధం లేదట నాతో. ఒకవేళ నేను ఈ సంబంధం కాక వేరే సంబంధం చేసుకుంటే వాళ్ళు నా పెళ్ళికే రారట" రమణ మంత్ర ముగ్ధుడిలాగా వింటున్నాడు ఎదుటి బెర్తుమీద కూచునివున్న అమ్మాయి చిరునవ్వు ముఖంతో ఆసక్తిగా, చెవులప్పగించి వింటున్నది పాపకు కూడా ఏమిటో అర్థమైనట్లు చూస్తున్నది

"అబ్బ! పెళ్ళి అనగానే మన స్వేచ్ఛ కాస్తా పోతుందండీ." మనస్సులో అతడి అభిప్రాయంతో ఏమాత్రమూ ఏకీభవించలేక పోతున్నాడు రమణ ఎంత అందమైన బంధం, అది ఒకవేళ బంధమే అయినా, అనుకున్నాడు

"రేపు ఆ సంబంధం చూసి, ఇంచుమించుగా ఏదో లాంఛనంగా చూడటమేననుకోండి మా అక్కయ్య వాళ్ళ ఎన్నికమీద నాకు చాలా నమ్మకమూ, గురీ, విశ్వాసమూ కూడా ఉన్నాయి రేపు సాయంకాలం బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌కు వెళ్ళిపోతాను. సాయంకాలం బ్రాడీపేట నాలుగవ లైను ఎంట్రెన్సు దగ్గరకు రాండి కాస్త అలా బజారుకి తిరిగి కబుర్లు

45 వ పేజీ చూడండి



# అపస్మారం

[illegible] దిగ్భ్రాంతుడయ్యాడు

"తల్లీ ఒక్కనిమిషం నిల్చుంటారా?"
అవధాన్లు వారన్నారు

మీరా కాళ్ళు తడవడ్డాయి "ఏం?" అంది. ఆమె కంఠం సీసంలా బరువుగా ఉంది

"అంతా సిద్ధంగా ఉంది. ఆఖరుమారు పాపను చూసేయమ్మా తీసుకెడతాం" అన్నారు.

అవధానిగారు వీణ మొహం మీది గుడ్డ తొలగించారు. తల్లివడిలో శాంతంగా నిద్రిస్తున్నట్టున్న వీణ దగ్గర నిల్చుంది మీరా ఒక్క నిమిషం తదేకంగా వీణ మొహంవైపే చూసింది వెంటనే మంచులా చల్లగా ఉన్న వీణ బుగ్గమీద ముద్దుపెట్టుకుని వెనుదిరిగింది వీణ మెడలోని కెంపుల నెక్లెసు దీపం వెలుగులో తళుక్కుమంది.

"ఇదేమిటమ్మా?" అంటూ అవధానిగారు మెడ దగ్గర చెయ్యి పెట్టారు. వీణ మెడలోని నెక్లెసు వడగళ్ళలా చల్లగా చేతికి తగిలింది

"శామణ్ణా, పాప మెడలో గొలుసు తియ్యాలాయినా"

ఆమాట విన్న మీరాకు తలక్రిందు తిరిగినట్టయింది గోడను ఆసరాగా వేసుకుని నిల్చుంది శాము మొహం అటుతిప్పి

"మీరే తీసెయ్యండి" అన్నాడు.

అవధానిగారు గొలుసు తీసి మీరా చేతికిచ్చారు కూతురికి ప్రాణప్రదమయిన ఆభరణాన్ని మీరా శూన్యంగా ఉన్న తనహృదయానికి హత్తుకుంది

కూతుర్ని ఓదార్చటానికి బయలుదేరి వచ్చిన కృష్ణయ్యగారిని, కమ్మలమ్మగారిని మీరా తలుపు దగ్గరే 'రండి పెదనాన్నా' ఇంట్లో అందరూ కులాసాయేనా? అంటూ ఆహ్వానించింది. తమను చూడగానే ఏడ్పు రాగాలెత్తే మీరాని ఎలా ఓదార్చాలా అని ఆలోచిస్తూ వచ్చినవారు ఆశ్చర్యపోయారు మీరా తమనుండి ఏవిధమయిన సానుభూతిని ఆశించినట్టు కనిపించలా వాళ్ళకి తమంతట తామే మానుతున్న గాయాన్ని రేపటానికి ఇష్టంలేక అక్కడున్నన్నిరోజులూ వీణ పేరెత్తకుండా జాగ్రత్తపడ్డారు. ఒకప్పుడు వీణ ఆ ఇంట్లో ఉండేదన్న మాటే మరచినట్టుంది మీరా తీరు.

రెండురోజులుండి, కృష్ణయ్యగారూ, కమలమ్మగారూ ఊరికి బయలుదేరారు మీరా వారిని నవ్వుతూ సాగనంపింది. అర్థంలేని ఆనవ్వు వెనక, ఆమె హృదయాన్ని దహిస్తున్న అపారవేదనను, వారు గ్రహించ లేకపోయారు స్నేహితులనుండి, బంధువులనుండి వచ్చిన సంతాపసూచన ఉత్తరాలన్నిటిని చింపనుకూడా చింపకుండా కాల్చి [illegible]సంది.

వీణ నిష్క్రమించిన రోజునుండి ఆ ఇంట్లో స్మశాన మౌనం రాజ్యమేలుతోంది శాము— మీరా ఇద్దరూ మాట్లాడితే హృదయం పగులుతుందేమోనన్నట్టు ప్రవర్తిస్తున్నారు ఇద్దరూ కావాలనే ఒకర్నొకరు తప్పించుకు తిరుగుతున్నారు శాము వీణగురించి మాట్లాడతాడేమోనన్న కలవరం మీరాకు, మీరాను పలకరిస్తే వీణ పేరు వస్తుందేమోనన్న భయం శాముకు.

శాము రోజంతా చెరువు గట్టుమీదనో, ఎద్దుల దగ్గరో, గానుగచెట్టు నీడలో గడిపేవాడు. ఆకలనిపించినపుడు ఇంటికి వచ్చి కాస్త ఎంగిలి పడి మళ్ళా వెళ్ళిపోయేవాడు

మీరా గదిలో తలుపులు వేసుకుని కూర్చుందంటే బయటికి వచ్చేదేకాదు వెంకమ్మగారు బలవంతంచెయ్యగా చెయ్యగా కాస్త ఎంగిలి పడేది. ఓమారు రెండురోజులయినా మీరా అన్నం తినకుండా ఉండటం చూసి ఆమె కంగారు పడ్డారు. బయటికివెళ్ళబోతున్న శామును ఆపి,

"శామణ్ణా మీరా అన్నంతిని రెండురోజులయింది నువ్వయినా కాస్త చెపుదూ?" అన్నారు.

"అలాగా? నాకు తెలియదే!" అంటూ శాము మీరా గది తలుపు తడుతూ "మీరా, మీరా" అని పిలిచాడు. (సశేషం)

# సాధుపాత్రం

19 వ పేజీ తరువాయి

చెప్పుకుందాము .." అన్నాడతడు. రమణ సంతోషంగా తల వూపాడు.

"ఇంతకూ మీ పేరేమిటో చెప్పారుగాదు" అన్నాడతడు.

రమణ చెప్పాడు

అతడు కూడా తన పేరు చెప్పుకున్నాడు. వెంకటరావు అని

రమణకు సంతోషంగా ఉంది.

వెంకటరావు చెప్పాడు "ఏమిటోనండీ, పెళ్ళనేది తప్పకుండా మగవాడికి జరగవలసిందేకాని, ఎంత ఆలస్యమైతే అంత లాభదాయకం ...." అన్నాడతడు నవ్వుతూ

రమణ నవ్వలేదు

"సరిసరి లేకపోతే మీరు చెప్పండి రిక్షా వేసుకుని వస్తాను మీ ఎడ్రసు ఆరవ లైనన్నారు గాదూ. ఎన్నో క్రాస్‌రోడ్డు ఏమిటో కనుక్కోగలను ."

రమణ, "అవసరంలేదు, నేనే వస్తానని" మర్యాదగా చెప్పాడు

"ఇంతకూ రేపు నేను కూడా ఆరవ లైనులోనేకదా పెళ్ళి సంబంధం చూడటం ఎవరిల్లు చెప్పమా .. ఆఁ . మీకేమన్నాతెలుసాఅండి చిత్రపు వారు . చిత్రపు రామారావుగారు"

రమణకు రైలు కాస్తా పెద్ద గోతిలో పడిపోతున్నట్లనిపించింది ఎంత అణచుకుందామనుకున్నా అణగకుండా క్రోధమూ, అసూయా, దుఃఖమూ, పెల్లుబికి వస్తున్నాయి అయ్యో, అయ్యో అని మనసులో ఎంతగానో ఆక్రోశించాడు వెంకటరావు ఇతడి ముఖంవేపు చూడకుండా తనలో తానే ఆలోచించుకుంటున్నట్లు "వాళ్ళ సంప్రదాయం, చాలా మంచిదట తెలిసిన వాళ్ళందరూ కూడా అవశ్యం చేసికోదగ్గ సంబంధమనే చెప్పుతున్నారు"

రమణ ఏమీ మాట్లాడలేకపోయాడు

"ఏమంటారండీ మీరు. బహుశా మీకు కూడా తెలిసేఉండాలి ఆయన లాయరు కాబట్టి, చాలా మందికి తెలిసే ఉంటారు"

రమణ తనను తాను సంబాళించుకుని, బలవంతాన నవ్వు తెచ్చిపెట్టుకుని, "చాలా మంచి వాళ్ళు ." అన్నాడు.

వెంకటరావు పొంగిపోతూ,

"మీకు వాళ్ళతో పరిచయం ఉందా ఏమిటి? ఎప్పుడైనా వాళ్ళింటికి కూడా వెళ్ళారా ..." అని ఉత్సాహంగా అడిగాడు

"తెలుసు" అని మాత్రమే ముక్తసరిగా, ముభావంగా సమాధానం చెప్పాడు రమణ

"వాళ్ళమ్మాయిని కూడా చూశారా " ఉత్కంఠ కొంచెం సిగ్గూ ధ్వనించే కంఠంతో వెంకటరావు అడుగుతున్నాడు

తలలో పెట్టుకున్న పువ్వు దుమ్ములో పడిపోతున్నట్లనిపిస్తున్నది రమణకు ఏడుపు వచ్చేలా ఉంది ఎవరిమీదనో కసి, కోపం వాటి వాటి స్థానాలు మార్చుకొని, కార్పణ్యము, అసహ్యముగా మారిపోతున్నాయి భావాలు వల్లిమీద అసహ్యం కలుగుతున్నది అలాంటి వల్లిని తాను చేసుకున్నా, తనకు సుఖంలేదు. భగవంతుడు తనయందు దయ చూపబట్టే ఇది ఇలా జరుగుతున్నది వల్లి పూర్తిగా మారిపోయింది కాబోలు ఇంకా నయం దేవుడి దయవలన తాను నిన్ననో, లేక రేపో బయలుదేరి గుంటూరు వెళ్ళలేదు తాను ఎంత అవమానం పాలయ్యేవాడు! ఎంత పరిహాసపాత్రుడయ్యేవాడో. తననుచూసి అందరూ ఎంతెంత కంటగించుకునేవాళ్ళో! వల్లి తనతో ఏమనేదో! భగవంతుడికి మనస్సులోనే కోటి దండాలర్పించుకున్నాడు రమణ. ఇది విచిత్రమైన సన్నివేశమే. ఇవాళే ఈ వెంకటరావుగారు తనకు తటస్థపడటం. దేవుడు తనను రక్షించాడు ఆయన తన మేనమామని తానెందుకు వెంకటరావుతో చెప్పాలి. తనకు సిగ్గుగాదా. అవమానంకాదా చెప్పకూడదు. తన కసలు మేనమామే లేడనుకుంటాడు వాళ్ళం దరినీ పోయి గంగలో దూకనీ అయినా ఇందులో అధర్మ మేముంది అన్యాయ మేముంది మనుష్యులంతా డబ్బుకోసం, హోదాకోసం, దర్జాకోసం, సౌఖ్యంకోసం మోజు పడతారు కక్కుర్తి పడతారు. అది మానవ నైజం వీటిముందు తక్కినవేవీ కొరగావు రేపు వల్లి సినిమాకు వెళ్ళితే ఐదు రూపాయలు ఖర్చుపెట్టి ఇద్దరూ బాక్సులో కూచుంటారు చిన్నకారులో తప్ప, రిక్షా ఎక్కవలసిన పని ఉండదు వల్లికి పెద్ద మూడంతస్థుల భవనంలో కాపురం ఉండవచ్చును సినిమా స్టారులా అలంకరించుకోవచ్చును వంటమనిషిని పెట్టుకోవచ్చును ఇంటినిండా పని మనుషులు మంచిదే దిగులుగా, నిస్పృహగా నిట్టూర్చాడు రమణ ఈ విషయం అమ్మకు తెలిస్తే ఆమె తనతో పైకి ఒక్క మాట అనకపోయినా లోపల ఎంత కృంగిపోతుందో! ఎంత ఏడుస్తుందో! పాపం! ఎంత బాధ పడుతుందో మామయ్య డబ్బూ, దర్జా చూసికాదు అమ్మ వల్లిని తన కోడలుగా చేసుకోవాలని తాపత్రయపడటం తపన చెందటం వల్లి అంటే చిన్నతనంనుంచీ ఎంత ప్రాణాలూ పెట్టుకొని బ్రతికింది కనుక ఏదన్నా కొంచెం వల్లికి ఒళ్ళు వెచ్చబడిందని తెలిస్తే ముందు ఈమె

ఒంటిగంట కాగానే పర్మిషన్ తీసుకుని దిగు లుగా, దీనంగా రమణ ఇంటికి వచ్చాడు ఇవాళ కూడా సెలవు పెట్టి గుంటూరులోనే ఉన్నాడని ఆనందంగా వూహించుకుంటున్న తల్లి సంభ్రమంగా, సంబరంతో కొడుకును చూసి నిశ్చేష్టురాలైంది ఆమెకు ఎంతో దిగులైంది ఏమీ ప్రశ్నించనూలేకపోయింది

కంచంపెట్టి, అన్నం పెట్టి, రమ్మని పిలిచిన తరువాత కంచంముందు కూచుని అతి సంగ్రహంగా, సంక్షిప్తంగా జరిగిన సంగతి యావత్తూ కొడుకు ఆమెకు చెప్పేశాడు ఆమె నోట మాట రాలేదు కొండ విరిగి మీదపడినట్లూ, నడుములు విరిగిపోయినట్లూ అనిపించింది కొడుకు చూడకుండా కళ్ళ నీళ్ళు ఒత్తుకున్నది ఇంత అన్యాయం జరిగిపోతున్నా తనకు దిక్కెవ్వరూ లేరుకదా తాను వూరుకుంటుందా ఏం? తక్షణమే గుంటూరు పోయి, నలుగురి ఎదుటా తమ్ముణ్ణి తలవాచేట్లు చీవాట్లుపెట్టి "ఎట్లా చేస్తావో చూస్తాగా నా బిడ్డకు పరాయి సంబంధం" అని పోట్లాట పెట్టుకోదూ! ఇంతలోనే ఆమెకు నిస్పృహ, నిరాశ ఆవరించినయ్ ఏం లాభం వాళ్ళు కుదుర్చుకున్నారేమో ఈ జన్మకు వాడి పాపిష్టి ముఖం తాను చూడదు. వల్లికి రేపు కొడుకో, కూతురో పుడితే తాను పోయి చూడకుండా ఎత్తుకోకుండా ఉండగలదా? ఆమె కళ్ళవెంట గిర్రున నీళ్ళు తిరిగినయ్

రమణ కంచంలో చేయి కడుక్కుంటూ ఉంటే మూడు రోజులక్రితం తల్లి అన్న మాటలు గుర్తు వచ్చినయ్

బట్టలు వేసుకుని ఆఫీసుకు బయలుదేరాడు తల్లివేపు పరిశీలనగా చూడాలంటే మనస్సంతా భయం భయంగా, దిగులు దిగులుగా, బితుకు బితుకుమంటూ ఉంది పాపం, ఆమె ఎంత బాధ పడుతున్నదో రమణ వీధి వాకిలి దాటబోతూ ఉంటే తల్లి "అబ్బాయీ" అని పిలిచింది

రమణ దిగులుగానూ, భయంగానూ లోపలకు వచ్చాడు. నులకమంచంమీద తన పక్క చుట్టకింద భద్రంగా దాచి పెట్టి ఉంచబడిన కవరు నొకదాన్ని తెచ్చి తల్లి రమణ చేతి కిచ్చింది

"ఇంతకుముందే వచ్చింది ఆ సంగతి మరచిపోయాను ఎవరు రాశారో చూడు బాబాయినుంచో, లేక తమ్ముడు వ్రాశాడో" అన్నది తల్లి.

రమణకు ఆశ్చర్యంగా ఉంది తనకు కవరువ్రాసే వాళ్ళు ఎవరూ ఉండరు బాబాయి ఎప్పుడూ కార్డే వ్రాస్తాడు. అయినా, నిర్లిప్తతతో కవరుచించి, చక్కని వరుసలో ముత్యాలు కూర్చినట్లుగా ఉన్న, జాబులోని పంక్తులను చూచి ఉద్వేగంతో వణికిపోయాడు. ఆనందమో, విభ్రమమో, సంతోషమో, విచారమో, దుఃఖమో, ఏమీ తెలియని స్థితి అది గుండెలు వేగంగా కొట్టుకొనసాగాయి. శరీరమంతా చెమర్చిపోతున్నది. పారవశ్యమో, భయమో, సర్వేంద్రియాలనూ శాసిస్తున్నది ఆ ఉత్తరాన్ని పదే పదే రమణ ఇట్లా చదువుకున్నాడు.

"బావా,

నువ్వు ఎంత తెలివైనవాడవు. విన్నేమనాలో తెలీకుండాఉంది మేము చాలా మంచివాళ్ళమని ఎప్పుడు కనుక్కున్నావు? నేను చాలా అందమైనదాన్నటగా? నీ తెలివికి జోహారులు. నిన్ను ఏమనాలో నాకు తోచటంలేదు. మన్నెప్పుడొస్తావా అని ఎదురు చూస్తున్నాను నేను. నీవేమో భలే పని చేశావు తిరుగు ప్రయాణంకి మళ్ళీ ఎవరన్నా తటస్థ పడితే నాకు పెళ్ళి కాదేమోనన్న బెంగతో కొంచెం రికమెండ్ చేయకపోయావా? చేసే ఉంటావులే మంచి సంబంధం వదులుకో వద్దని చెప్పకపోయావా? భలే మంచి బావవే నాకేం తెలుసు ఫిరంగిపురంలో మా ఇందిర ఎక్కబట్టి, అదీ మీ పెట్టెలోనే ఎక్కబట్టి నీ తెలివి తెలిసింది గుంటూర్లో దిగనేలేదుకదూ. నాకు ఒక్కటే విచారంగా ఉంది ఇంత అమాయకుడైన బావతో సంసారం ఎట్లా దిద్దుకోగలనా? అని ఇందిర చెప్పి నవ్వింది నిన్నది గుర్తు పట్టింది. అడుగుదామనుకున్నదట కూడా తనను గుర్తు పట్టలేదా అని కాని మీరు నా విషయం మాట్లాడుకుంటూఉంటే విందామని ఏమీ మాట్లాడలేదట. నాకు సిగ్గుగా ఉంది బావా నీకు ఇంకా అనేక విషయాలు వ్రాయటానికి. వచ్చే ఆదివారం అత్తయ్యా, నువ్వూ వస్తారని ఎదురు చూస్తాను దేవుడి దయవలన మధ్య దారిలో నన్ను చూడటానికి వచ్చే వాళ్ళు ఎవరూ మీకు తటస్థపడకుందురుగాక శుక్రవారమే ఇందిరవచ్చి చెపితే నీకోసం ఎంతగా ఎదురు చూశానో నీకు తెలీదు. చెప్పినా అర్థంకాదు ఇంక ఏమి వ్రాయాలన్నా నీమీద నాకు చాలా కోపంగా ఉంది వచ్చి ఆ కోపం పోగొడితేనే ఇకముందు నీతో మాట్లాడేది......

చరణ సేవకురాలినని వ్రాయనా
చెవులు మెలిపెడతానని వ్రాయనా

వల్లి" ★

---

బాలసాహితి :




ఓ ఏడాది మౌల్వీ నసీరుద్దీన్ పెరట్లో పుచ్చపాదులు బాగా కాచేయి ఆయనకు ఎంతో సంతోషంగా వుంది. కొత్తముఖం ఎవరు వీధిలో కనిపించినా పిలుచుకొచ్చి ఓ కాయ ఇచ్చి పంపుతున్నాడు.

ఒకరోజున ఎవరో ముగ్గురు పరదేశులు వీధినే వెడుతూ వాకిట్లో కూర్చుని వున్న మౌల్వీకి సలాం చేశాడు. మౌల్వీ ఎంతో సంతోషపడ్డాడు. లోపలికి తీసుకెళ్ళేడు. పుచ్చకాయలు ముక్కలు కోసి ఎదుటపెట్టేడు. వారిని మొహమాట పెట్టి కొసిరి కొసిరి తినిపించేడు.

వాళ్ళు వెళ్ళబోతూంటే- "ఇంటి దగ్గర పిల్లలుంటారు. వాళ్ళకూ్కడా తీసికెళ్ళండి."- అన్నాడు.

అన్నదే తడవుగా పరదేశులు ఇద్దరు రెండేసి కాయలు కోసి చంకన పెట్టుకున్నారు. మూడోవాడు మూడుకాయలు కోసేడు. రెండు చంకల్లోనూ రెండు పెట్టుకున్నాడు. మూడోది పట్టు దొరక్క ఆపసోపాలు పడుతున్నాడు.

మౌల్వీ అతని ముందుకు వచ్చి నమస్కారం చేశాడు.

"ప్రభువులకు వందనాలు. తమరు స్వయంగా ఈ బీదవాడిని కరుణించారు, సంతోషం."

ఆ పరదేశి ఆశ్చర్యపడ్డాడు :

"నేను రాజునని ఎల్లా గ్రహించేవు ?"

మౌల్వీ మళ్ళీ నమస్కరించి అన్నాడు. "తమ అత్యాశే చెప్తోంది !"

తైమూర్ సిగ్గుపడ్డాడు. ★